కర్నూలు I నంద్యాల
వార్త
8 జూన్ 2025 ఆదివారం పేజీలు 4

## సబ్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి





**నంద్యాల, జూన్ 7, ప్రభాతవార్త ప్రతినిధి**
డోన్ పట్టణంలోరూ.25లక్షలతో నిర్మించిన పోలీస్‌సబ్‌డివిజన్ కార్యాలయాన్ని స్థానిక ఎంఎల్ఏ కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి, పోలీసు ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రరోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్ధనరెడ్డి శనివారం ప్రారంభించారు. మంత్రికి పోలీసుఉన్నతాధికారులు, కూటమినేతలు స్వాగతం పలికారు. కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం పోలీసుశాఖకు కేటాయించిన డ్రోన్‌ను మంత్రి పరిశీలించారు. డ్రోన్ పనితీరును మంత్రికి పోలీసులు వివరించారు. ఈ డ్రోన్‌కోసం రూ.5.50లక్షల సొంతనిధులు మంత్రి బిసి.జనార్ధనరెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు డోన్ ఎంఎల్ఏ కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి, ఎపి సీడ్స్ కార్పొరేషన్ ధర్మవరం సుబ్బారెడ్డి, మాజీ ఎంఎల్ఏ కోట్లసుజాతమ్మ, రాయలసీమరేంజ్ డిఐజి డా.కోయప్రవీణ్, ఎస్‌పి అధిరాజ్‌రాణాసింగ్, డోన్ ఆర్‌డిఓ నరసింహులు, డోన్ డిఎస్‌పి శ్రీనివాసులు, ఎస్‌బి సిఐ మోహన్‌రెడ్డి, డోన్ అర్బన్ సిఐ ఇంతియాజ్‌బాష, డోన్ రూరల్ సిఐ సిఎం. రాకేష్, బనగానపల్లె సిఐ ప్రవీణ్‌కుమార్, బేతంచరల టౌన్ సిఐ వెంకటేశ్వర్లు, బేతంచెర్ల రూరల్ సిఐ మంజునాథ్, ప్యాపిలి సిఐ వెంకటరామిరెడ్డి, డోన్ అర్బన్ ఎస్‌ఐలు శరత్‌కుమార్‌రెడ్డి, నరేంద్రకుమార్, డోన్ రూరల్ ఎస్ఐ మమత, ఆర్ అండ్‌బి డిఇ ప్రసాదరెడ్డి, పిఆర్ డిఇ గంగాధర్, ఆర్‌అండ్‌బి ఎఇ శ్రీహరి, పంచాయతీరాజ్ ఎఇ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో ఘనంగా బక్రీద్ వేడుకలు

### – త్యాగానికి ప్రతీక బక్రీద్
### ఈద్గా, మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు

**నంద్యాల, జూన్ 7, ప్రభాతవార్త ప్రతనిధి**
దైవం పట్ల విశ్వాసానికి ప్రతీకగా నిర్వహించే బక్రీద్ పండుగను నంద్యాల పట్టణ ప్రజలు శనివారం ఘనంగా జరుపుకొన్నారు. నంద్యాల బొమ్మలసత్రం ఈద్గాలో మతగురువు మౌలానా అబ్దుల్ హాది, ఎస్‌ఆర్‌బిసి ఈద్గాలో ముఫ్తీమహమ్మద్‌రఫీ, సాయిబాబానగర్ ఈద్గాలో నంద్యాల జిల్లా ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్‌బాష సిద్దిఖీ దాదాపు 20 మసీదులలో ముస్లిం సో దరులు బక్రీద్ పండుగకు ప్రత్యేక నమాజులు చేశారు. నమాజుల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. ఈద్గాల వద్ద సుమారు 200 మంది పోలీసులను ఏర్పాటుచేసినట్లు పోలీసుశాఖ వారు తెలిపారు. సాయిబాబానగర్ ఈద్గాలో ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్‌బాష సిద్దిఖీ మాట్లాడుతూ ప్రతి మనిషి ప్రవక్త సూచించిన ఆధ్యాత్మిక ధర్మపథంలో జీవించాలని సూచించారు.



## ఆరోగ్యం కోసం..యోగా

### – జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా






**నంద్యాల, జూన్ 7, ప్రభాతవార్త ప్రతినిధి**
ఆరోగ్యం కోసం యోగా చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సూచించారు. మహానంది పుణ్యక్షేత్రంలో శనివారం 200మందితో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని జెసి సి.విష్ణుచరణ్ జ్యోతివెలిగించి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్రప్రభుత్వ ఆదేశాలమేరకు నెలరోజుల పాటు రాష్ట్రమంతా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. 2047నాటికి స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా ప్రతి ఒక్కరు ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలనేది రాష్ట్రప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన శ్రీశైల దివ్యక్షేత్రంలో, మహానంది, అహోబిలం, బెలుంగుహలు, పచ్చర్ల జంగిల్ క్యాంపులో యోగా కార్యక్రమాలు నిర్వహించుకునేలా ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జాయింటుకలెక్టర్ విష్ణుచరణ్ మాట్లాడుతూ మహానంది ఆలయప్రాంగణంలో పెద్దఎత్తున యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అంతకు ముందు రామచంద్రమిషన్ యోగా గురువు ఆషా, బృందసభ్యులు యోగాంధ్ర కార్యక్రమం లో ఆసనాలు వేయించడంతో కొన్ని విధానాలతో ప్రాణాయామం చేయించారు. ఈ కార్యక్రమంలో మహానంది దేవస్థానం కార్యనిర్వహణాధికరాఇ శ్రీనివాసరెడ్డి, నంద్యాల ఆర్‌డిఓ విశ్వనాథ్, డిఎం అండ్‌హెచ్‌ఓ వెంకటరమణ, ఆయుష్ సీనియర్ మెడికల్ అధికారి యశోధర, పలువురు జిల్లా అధికారులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది, సేవకులు, వ్యవసాయకళాశాల విద్యార్థులు, సత్యసాయి ధాన్యమండలి సభ్యులు,స్థానికులు, భక్తులు, యాత్రికులు, తదితరులు యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## నంద్యాల అర్బన్..
## తహశీల్దారు ఎవరు..!?

**రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం రెవెన్యూ శాఖలో తహశీల్దార్ల బదిలీ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. నంద్యాలలో అర్బన్ , రూరల్ తహశీల్దారు పోస్టులు ఉన్నాయి. బదిలీల సందర్భంగా కొందరి పేర్లు వినిపించగా వారు, వీరు వస్తారు అనే ఊహాగానాలు వినిపించాయి. అందరి అంచనాలను తారుమారు చేస్తూ...**

నంద్యాల అర్బన్ తహశీల్దారుగా ప్రియదర్శినిని ప్రభుత్వం నియమించింది. ఈ నేపథ్యంలో రూరల్ తహశీల్దారుగా రామచంద్రారావు పేరు వినిపించినా ఆయనకు బదులుగా పత్తి శ్రీనివాసులును నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావడంతో తహశీల్దారు బదిలీలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా నంద్యాల అర్బన్ తహశీల్దారుగా ఉన్న ప్రియదర్శిని బదిలీ అయ్యారు. నంద్యాల అర్బన్ తహశీల్దారు పోస్టు కోసం ఎందరో ప్రయత్నించగా పలుపేర్లు తెరపైకి వచ్చాయి. వారు వస్తారు, వీరు వస్తారంటూ ప్రచారం సాగింది. శనివారం ఊహాగానాలు వినిపించిన వారెవరు రారని స్పష్టమైంది. ఉన్నతాధికారులు కఠినవైఖరి అవలంబిస్తుండటంతో రెవెన్యూ అధికారులు పేరు చెప్పడానికి వెనుకాడుతున్నారు. దీంతో నంద్యాల అర్బన్ తహశీల్దారు కార్యాలయం దీంతో ప్రత్యేకతగా మారింది. ఆదివారం రాత్రికి తహశీల్దారు ఎవరన్నది స్పష్టమవుతుందని సమాచారం.

నంద్యాల, ప్రభాతవార్త :

## బిల్లులు నిధిపోర్టల్‌లో చేర్చకపోవడం.. ఆంతర్యం ఏమిటో..!?

### – కాంట్రాక్టరు రావలసిన బిల్లులు రూ.6కోట్లు




**నంద్యాల, జూన్ 7, ప్రభాతవార్త ప్రతినిధి :**
నంద్యాల మున్సిపాలిటీ అన్నింటిలో కొత్త చరిత్ర సృష్టిస్తున్నంది. మున్సిపాల్టీలో అంతా బాగుంటే కలిసొస్తుందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో కోట్లాదిరూపాయల పనులు కాంట్రాక్టర్లు చేయగా నేటివరకు బిల్లులు చెల్లించక పోవడంతో అప్పుల ఒత్తిడి తట్టుకోలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. కొన్నిచోట్ల ఐదుశాతం మామూళ్లు తీసుకుని బిల్లులు నిధి పోర్టల్‌లో ఎక్కించారనే ఆరోపణలున్నాయి. ఎన్నికలముందు కాంట్రాక్టర్లు పనులుచేయక పోవడం వల్లే వైకాపా ఓటమిపాలై తెలుగు దేశం అఖండవిజయం సాధించిందని అంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రావడంతో మున్సిపల్‌మంత్రి నారాయణను కలిసి తమ సమస్యలను కాంట్రాక్టర్లు విన్నవించుకోగా బిల్లులు నిధిపోర్టల్‌లో ఎక్కించాలని ఆయన ఆదేశాలు జారీచేశారు. అయితే నిధిపోర్టల్‌లో ఎక్కిన బిల్లులకు ప్రభుత్వం దశలవారీగా బిల్లులు అందజేస్తున్నది. అయితే నంద్యాల మున్సిపాల్టీలో చెల్లించాల్సిన బిల్లులు నిధిపోర్టల్‌లో ఎక్కించకపోవడంలో సమస్య ఏమిటో అర్థం కావడం లేదు. నంద్యాల పట్టణంలో 2023లో సుమారు రూ.6కోట్ల పనులు చేసినట్లు సమాచారం. గతంలో నంద్యాల మున్సిపాల్టీలో ఉన్న 50మంది కాంట్రాక్టర్లు బిల్లులు రాకపోవడంతో పనులు చేయలేమని చేతులేత్తేశారు. కాంట్రాక్టర్ల బిల్లులు నిధిపోర్టల్‌లో ఎక్కించకపోవడంతో మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ, జిల్లా మంత్రులు ఎన్‌ఎండి.ఫరూక్, బిసి.జనార్ధనరెడ్డి, పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డిశబరిని కలిసి సమస్యలను వివరించాలని కాంట్రాక్టర్లు నిర్ణయించినట్లు సమాచారం.

## వైసిపి కౌన్సిలర్ల రాజీనామా..డ్రామా..!

: ఆదోని ప్రజలు గమినిస్తున్నారు
: బిజెపి నాయకుడు వెల్లాల మధుసూధనశర్మ.



**ఆదోని జూన్ 7 ప్రభాతవార్త :** ఆదోని మున్సిపాలిటీలో వైఎస్సార్ పార్టీ అధికారం చెలాయిస్తూ కూడా ఆదోని అభివృద్ధి చేయడం చేతకాక వివిధ రకాల డ్రామాలు చేస్తున్నారని బిజెపి నాయకుడు మధుసూధనశర్మ ఎద్దేవా చేశారు. 7నెలల కిందట వైస్ చైర్మన్లకు విడివిడిగా కుర్చీలు వేయడం లేదని కౌన్సిల్ జరగకుండా అడ్డుకుని ఒక్క అభివృద్ధి పనికూడా జరగకుండా అడ్డుకోవడమే కాకుండా. ఆదోని తాగునీటి విషయములో కూడా నిర్లక్ష్యం చేసి ఎల్ ఎల్ సి కాలువలో నీరు ఉన్నంతవరకు మున్సిపాలిటీలో కుర్చీల కోసం కొట్లాడుకుంటూ తాగునీటిని నిల్వచేసేసుకునే విషయములో పాలకవర్గం నిర్లక్ష్యం చేయడం వలన ఇంకొక నెలరోజుల తర్వాత ఆదోని పట్టణానికి తీవ్రమైన నీటి కొరత వచ్చేపరిస్థితులు వైఎస్సార్ పార్టీ మున్సిపల్ పాలకవర్గం సృష్టించిందని మధుసూధనశర్మ విమర్శించారు. అంతేకాకుండా గత మూడు నెలలుగా చైర్మన్ శాంతమ్మ మాకు సహకరించడం లేదని అందుకే అభివృద్ధి చేయలేకపోతున్నామని శాంతమ్మ పైన అవిశ్వాస తీర్మానం పెట్టిన తరువాత ఆదోనిని అభివృద్ధి చేస్తామని ప్రజలను మభ్యపెట్టి చైర్మన్ మార్పు జరిగేవరకు అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేసి కాలయాపన చేసినది వాస్తవం కాదా అని మధుసూధనశర్మ ప్రశ్నించారు.ఎలాగోలా లక్షల రూపాయలు చేతులు మార్చుకుని వారందరికీ ఆమోదయోగ్యమైన లోకేశ్వరమ్మ ని చైర్మన్ గా పెట్టుకున్నాక ఇప్పుడేమో వార్డులలో అభివృద్ధి పనులకు అధికారులు సహకరించడం లేదంటూ వైసిపి కౌన్సిలర్లు రాజీనామా చేసినట్లు కొత్త డ్రామాలు మొదలుపెట్టారని మధుసూధనశర్మ విమర్శించారు.నా భార్య లలితమ్మ కౌన్సిలర్ గా ఉన్న అమరావతి నగర్ వార్డు లో అభివృద్ధి పనులు జరగడం లేదని కౌన్సిల్ మీటింగ్ లో ప్రశ్నించినప్పుడు మీరు పార్టీ మారారారు కాబట్టే అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మాట్లాడారు.ఇప్పుడేమో వైఎస్సార్ పార్టీ కౌన్సిలర్ల కి అనుకూలమైన చైర్మన్, అనుకూలమైన వైఎస్ చైర్మన్లు అంతేకాకుండా ఆదోని మున్సిపాలిటీలో మా వైఎస్సార్ పార్టీ కౌన్సిల్ అధికారములో ఉంది కాబట్టి మేము అభివృద్ధి చేస్తామని ప్రగల్భాలు పలికిన వైఎస్సార్ పార్టీ నాయకులు అభివృద్ధి చేయడం చేతకాక ఏం చేయాలో అర్థంగాని పరిస్థితుల్లో రాజీనామాల డ్రామాలకు తెరలేపారని మధుసూధనశర్మ విమర్శించారు. కాబట్టి ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మరియు కూటమి నాయకులు మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు,మల్లప్ప సహాయ సహకారాలు మరియు కూటమి ప్రభుత్వం సహకారము లేకుండా ఆదోని అభివృద్ధి వైఎస్సార్ పార్టీ కౌన్సిల్ వల్ల కాదనే విషయాన్ని ఆదోని పట్టణ ప్రజలు గమనించాలని మధుసూధనశర్మ కోరారు .

## రైలు కింద పడి మహిళ మృతి



**ఆదోనిలీగల్, జూన్07, ప్రభాతవార్త;**
కౌతాళం మండలంలోని కామవరం గ్రామానికి చెందిన హరిజన చిట్టెమ్మ (38) అనే మహిళ జీవితంపై విరక్తి చెంది శనివారం గూడ్స్ రైలు కింద పడి మృతిచెందినట్లు ఆర్‌పీహెచ్‌సీ సాయి సర్వేశ్వరరావు తెలిపారు. సదరు మహిళకు వివాహమై 15 యేళ్లు అయినా పిల్లలు కలగక పోవడం, భర్తకు యాక్సిడెంట్‌లో కాలు విరగడం తదితర కారణాలతో ఆమె జీవితంపై విరక్తి చెంది మదన పడేదని గ్రామస్తులు తెలిపారన్నారు. ఆమె మానసిక స్థితి కూడా సరిగా లేదని, జీవితంపై విరక్తి చెంది గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుందని తెలిసిందన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## ప్రాణ బలి దానమే బక్రీద్ పర్వదినం..!

### – ఘనంగా ఈద్ ముబారక్ వేడుకలు..





**కోసిగి, జూన్ 7, ప్రభాతవార్త**
మానవుడు చేసిన పాపాలకు ప్రతి ఫలంగా దేవుడు తన ప్రాణాన్ని త్యాగం చేయడమే బక్రీద్‌గా నిలిచిందని, ఇందు కోసం ప్రతి ముస్లీం త్యాగం చేసేందుకు ముందుకు రావాలని ముస్లీం మత గురువు జాకీర్ మౌలానా అన్నారు..శనివారం ముస్లీం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు.. ముందుగా ఉదయానే వారి వారి మసీద్‌లకు వెళ్లి ప్రత్యేక నమాజ్‌లు చేసారు. అనంతరం గ్రామ శివార్లో ఉన్న ఈద్గ్‌కు మూకుమ్మడిగా వెళ్లి బక్రీద్ ప్రార్థనలు చేసారు. ఈ సందర్భంగా ఈద్గ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలో మౌలానా ప్రసంగిస్తూ దేవుడు తన స్వరూపంలో చేసిన మానవులను పరీక్షించడం కోసం ఇబ్రహీం కుమారుడు ఇస్మాయిల్‌ను బలిగా ఇవ్వాలని కోరగా ఏన్నో ఏళ్లకు లేకలేక జన్మించిన ఒక్క కుమారుడిని దేవుడికి బలిగా ఇవ్వడానికి ఇబ్రహీం సిద్ధం కావడంతో దేవుడు ఆ బలిని నిలుపుదల చేసి తన కుమారుడకి బదులుగా బలిష్టమైన ఒక బకరా(గొర్రె)ను ఇవ్వడం జరిగిందన్నారు.. దీంతో తాను పెట్టిన పరీక్షలో ఇబ్రహీం గెలిచాడని, ఇస్మాయిల్‌కు బలిగా పొట్టేళ్లను బలిగా ఇవ్వడంతోనే ఈద్ చేసుకున్న దీనినిబకరా ఈద్(బక్రీద్)గా పిలిచారని వివరించారు. అలాగే దైవ గ్రంథమైన ఖురాన్‌ను భక్తి శ్రద్ధలతో పఠిస్తే సర్వ పాపములు తొలగిపోతాయని సూచించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు..ఇళ్లకు చేరుకున్న ముస్లీంలు ఖుర్బానీ కోసం ముందుగానే సిద్ధం చేసుకున్న జంతువును బలిగా ఇచ్చిఆ మాంసాన్ని మూడు భాగాలు చేసి పేదలకు, ఇతరులకు, తన స్నేహితులకు అందించి ఖుర్బానీ చేసుకుని సంతోషాలమధ్య బక్రీదును జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కోసిగి ఎస్ఐ హనుమంత్‌రెడ్డి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసారు..

## ఈనెల 12న మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రమాణస్వీకారం



**నంద్యాల, జూన్ 7, ప్రభాతవార్త ప్రతినిధి**
తెలుగుదేశం పార్టీ సీనియర్‌నేత, మంత్రి ఎన్‌ఎండి ఫరూక్‌ను నమ్ముకున్న గుంటుపల్లి హరిబాబుకు నంద్యాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ పదవిదక్కడంతో నంద్యాల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 12న మార్కెట్‌యార్డు చైర్మన్‌గా హరిబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. తండ్రి గుంటుపల్లివెంకటేశ్వరరావు తరహాలోనే హరిబాబు విధేయుగా ఉంటూ అందరితో సెహబాష్ అనిపించు కున్నారు. గత ఎన్నికల్లో ఫరూక్ విజయంకోసం కృషి చేశారు. రైతుకుటుంబానికి చెందిన హరిబాబు అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజాసేవకు పెద్దపీటవేసేవారు. ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆశించిన పదవి దక్కుతే సేవాభావాన్ని మరింత పెంచేందుకు నిర్ణయించుకున్నారు. మార్కెట్ యార్డు చైర్మన్ కావడంతో మంత్రి ఫరూక్ ఆశీస్సులతో సమస్యలపై దృష్టి సారించి న్యాయం చేస్తారని రైతులు ఆశిస్తున్నారు.

## వెలుగోడులో.. పండుగ పూట విషాదం

### – రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి
### – ఒకరికి తీవ్రగాయాలు



**వెలుగోడు, జూన్ 7, ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణంలో బక్రీదు పండుగ ఆనందంలో ఉన్న వేళలో సాయంత్రం గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. వెలుగోడు పట్టణానికి యువకులు ద్విచక్రవాహనంపై ఆత్మకూరుకు బయలుదేరారు. స్మతివనం సమీపంలో రోడ్డుప్రమాదం సంబవించి అక్కడికక్కడే ఇద్దరు చనిపోయారు. మరోకరికి విషమంగా ఉండడంతో ఆత్మకూరు సిఐ రాముడు, ఎస్ఐ నారాయణరెడ్డిలు చికిత్స నిమిత్తం వెలుగోడు ఆసుపత్రికి తరలించారు. వెలుగోడు ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు పరిక్షించగా సమీర్, సనావుల్లాలు మృతిచెందినట్లు ధృవీకరించారు. మరోకరికి తీవ్రగాయంతో ఉన్న షేక్షావలిని మెరుగైన చికిత్సకోసం నంద్యాల ఆసుపత్రికి తరలించారు. ఈసందర ్భంగా సిఐ మాట్లాడుతూ పట్టణానికి చెందిన మగ్బూల్‌కుమారుడు సమీర్ (20) రహంతుల్లా కుమారుడు సనా వుల్లా (20) తీవ్రంగా గాయపడిన మాబాషా కుమారుడు షేక్షావలిలుగా గుర్తించడం జరిగిందన్నారు. ప్రమాదం జరిగినప్పుడు షేక్షావలికి మూర్చరావడం జరిగిందన్నారు. జరిగిన ప్రమాదంపై విచారణచేస్తున్నారు. విషయం తెలియడంతో వెలుగోడు పట్టణానికి చెందిన ప్రజలు ఆసుపత్రకి తరలిరావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ బందోబస్తు నిర్వహించారు.



## నాటు సారా పై దాడులు



**కర్నూల్ హాస్పిటల్ జూన్ 7 ప్రభాతవార్త**
ఈరోజు ఓర్వకల్లు మండలం గుమితం తాండ లో నవోదయం కార్యక్రమంలో భాగంగా నాటు సారా పై దాడులు నిర్వహించడం జరిగినది ఈ దాడులలో సుమారు 900 లీటర్ల నాటుసారా తయారీకి ఉపయోగపడు బెల్లం ఊటను ధ్వంసం చేయడం జరిగినది అనంతరం గ్రామస్తులతో గ్రామసభ నిర్వహించి నాటు సారావలన వచ్చు అనర్థాల గురించి వివరించి నాటు సారాను పూర్తిగా నిర్మూలించాలని నాటుసారా లేని గ్రామంగా తీర్చిదిద్దాలని వివరించి,తదుపరి ప్రతి ఒక్కరు దీనిలో భాగస్వాములు కావాలని తెలియజేయడమైనది. ఇకమీదట ప్రతినిత్యము నాటు సారా పై దాడులు నిర్వహించడం జరుగుతుందని తెలియజేస్తూ నాటు సారాను పూర్తిగా మానివేసి ఇతర ఉపాధి కార్యక్రమంలో నిమగ్నం కావలసినదిగా తెలియజేయడమైనది. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాజశేఖర్ గౌడ్ ఈఎస్టిఎఫ్ సిఐ రాజేంద్రప్రసాద్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్ మరియు సిబ్బంది రామలింగ చంద్రపాల్, ఈరన్న రాజు, శ్రీనివాసగౌడు, మధు, (ఈ ఎస్ టి ఎఫ్) తదితరులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ స్టాఫ్ నర్సుల స్థానాలలో కాంట్రాక్ట్ వాళ్లను చూపడం సరికాదు



**కర్నూలు హాస్పిటల్ జూన్06 ప్రభాతవార్త:**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వందకు పైగా రెగ్యులర్ స్టాఫ్ నర్సుల ఖాళీలు ఉన్న బదిలీల ప్రక్రియలో అసలు రెగ్యులర్ స్టాఫ్ నర్సులు ఖాళీలే చూపకుండా రెగ్యులర్ స్టాఫ్ నర్సులకు అన్యాయం జరుగుతుంది అని కొందరు ప్రైమరీ హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్నటువంటి స్టాఫ్ నర్స్ వాపోయారు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో 220 కి పైగా రెగ్యులర్ స్టాఫ్ నర్సు ఉండాల్సిన స్థానంలో కేవలం నూరు మందికి పైగానే రెగ్యులర్ స్టాఫ్ నర్స్ ఉన్నారని మిగతా కాంట్రాక్ట్ బేస్ లో వర్క్ చేస్తున్నారు అని ఖాళీలు చూపిస్తే ఎందరో రెగ్యులర్ స్టాఫ్ నర్స్ లకు బదిలీలు చేసుకునే అవకాశం కల్పిస్తుందని కానీ ఎందుకు కాళీ లు చూపడం లేదో అర్థం కావడం లేదు అని కావున వీటిని పూన పరిశీలించి ఖాళీలు చూపించి అందరికీ అవకాశం కల్పించాలని కొన్ని యూనియన్లు మరియు పిఎస్సీల్లో పనిచేస్తుంటే రెగ్యులర్ స్టాఫ్ నర్సులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పి.హెచ్.సి లో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్ పలువురు కోరారు

# త్యాగానికి ప్రతీకగా నిలిచే పండుగ బక్రీద్



**వెల్దుర్తి, జూన్7, ప్రభాతవార్త:**
త్యాగానికి ప్రతీకగా నిలిచేది బ క్రీద్ పండుగ అని ముస్లిం మత గురువులు తెలిపారు. వెల్దుర్తి మండలంలో శనివారం ముస్లిం సోదరులు బక్రీద్ వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని ఈద్గాలలో ముస్లిం సోదరులు (ఈదుల్ అధా)ప్రత్యేక నమాజులు చేశారు. వెల్దుర్తి పట్టణ సమీపంలోని ఈద్గాలో, స్థానిక ఈద్గా మస్‌జిద్‌లో గురువులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గురువులు పవిత్ర గ్రంథం దివ్యఖురాన్‌ను పఠించి అందులోని సూక్తులను భక్తులకు వివరించారు. సమాజంలోని నిరుపేదలకు ప్రతి ముస్లిం సోదరుడు అన్ని విధాలా ఆదుకోవాలని సూచించారు. కొందరు పరిస్థితులు బాగాలేక కడుపేదరికంతో వచ్చి అడిగే వారికి సహాయసహకారాలు అందించాలని సూచించారు. కులం, మతం అని చూడకుండా సహాయం చేయాలన్నారు. పరమతసహనం పాటించాలన్నారు. ప్రార్థనల అనంతరం చిన్నారులు, యువకులు, వృద్దులు ఒకరికొకరు ఈద్‌ముబారక్ శుభాకాంక్షలు తెలుపు కున్నారు. అదేవిధంగా మండలంలోని రత్నాపల్లి, రామళ్లకోట, కలుగోట్ల, పుల్లగుమ్మి, బుక్కాపురం, గోవర్దనగిరి, బొమ్మిరెడ్డిపల్లి, అల్లుగుండు, యల్. నగరం, నార్లాపురం, నర్సాపురం తదితర గ్రామాల్లోని ఈద్గాలలో



బక్రీద్ వేడుకలు జరుపుకున్నారు. గురువులు మాట్లాడుతూ అల్లాహ్ దాసుడైన మహమ్మద్ ప్రవక్త అడుగుజాడల్లో ప్రతి ముస్లిం సోదరులు నడుచుకోవాలన్నారు. దైవచింతన, పాపభీతి కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించరాదన్నారు. అబద్దాలు ఆడరాదన్నారు. ముఖ్యంగా తల్లితండ్రులకు సేవ చేయాలన్నారు. పెద్దలను గౌరవించాలన్నారు. తప్పనిసరిగా 5 పూటలు నమాజ్ చేయాలన్నారు. జీవితంలో ఒక్కసారైనా మక్కాయాత్ర చేయాలన్నారు .రంజాన్ మాసంలో కఠిన ఉపవాసదీక్షలు చేపట్టాలన్నారు. సదఖా, జకాత్, ఫిత్రాలు నిరుపేదలకు, మదరసాలకు ఇవ్వాలన్నారు. ఈ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వెల్దుర్తి ఎస్సై జి. అశోక్ పర్యవేక్షణలో ఏఎస్సై బాలక్రిష్ణ, హెడ్‌కానిస్టేబుల్ రాముడు, పోలీస్‌కానిస్టేబుల్స్ మోహన్‌గౌడ్, లక్ష్మణ్, వెంకటేశ్వర్లు, తదితర సిబ్బంది ఈద్గాల వద్ద, మస్‌జిద్‌ల వద్ద బందోబస్తు చర్యలు చేపట్టారు.

# త్యాగాలకు ప్రతీక బక్రీద్



**ఆళ్లగడ్డ, జూన్ 7, ప్రభాతవార్తః**
ఆళ్లగడ్డలో బక్రీద్ వేడుకలను ముస్లీం సోదరులు శనివారం భక్తిశ్రద్దలతో లింగందిన్నెరోడ్డులో ఉన్న ఈద్గాలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మసీదులో నుంచి ముస్లీం సోదరులు తక్బీర్ చదువుతూ ఈద్గాకు చేరుకున్నారు. ఈసందర్భంగా ఆళ్లగడ్డ మండలం ప్రభుత్వ ఖాజీ, పాత మసీదు ఇమామ్ ఖాజీ మహమ్మద్ జాఫర్ సాధిక్ బ క్రీద్ పండుగ గొప్పతనాన్ని వివరిస్తు బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహిం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ జరుపుకుంటున్నామన్నారు. త్యాగం అనే స్వార్థాన్ని త్యజింప చేస్తుందని సా ర్థం వీడిన నాడే సేవ చేయేస్తున్నారు. ప్రతిఒక్కరు తమకునంలో ఇతరులకు సహాయం చేయాలన్నారు. ప్రత్యేక ప్రార్థన అనంతరం ముస్ల్ం సోదరులు ఒకరినొకరు అలింగం చేసుకొని ఈద్‌ముబారక్ జరుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే మండలంలోని ఓబులంపల్లి, బాచేపల్లె, కోటకందుకూరు, పెద్దచింతకుంట, పేరాయిపల్లి తదితర గ్రామాల్లో బక్రీద్ పండుగను ముస్లీం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈకార్య క్రమంలో ఆళ్లగడ్డ మస్లీం వేల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అమీర్ బాషా, ఆళ్లగడ్డ జేఏసీ కన్వీనర్ బీరువాల బాషా, ముస్లీం పెద్దలు జాముల్ వలి, ఉశేన్ బాషా, బాబు బాషా, చాక్లెట్ బాషా, హాకిం ముస్లీం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్-ఎంఎస్‌పి అనుబంధ సంఘాల నూతనకమిటీలను ఏర్పాటుచేయండి

**వెల్దుర్తి, జూన్7, ప్రభాతవార్త:**



ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల నూతనకమిటీలను ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా ఇంచార్జ్ పులిగుంట్ల గోపి అన్నారు. స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్ అధ్యక్షతన జిల్లా, మండల నాయకులతో కలిసి శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా పులిగుంట్ల గోపి మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవ స్థాపకులు మందక్రిష్ణ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్‌ను స్థాపించి 31 సంవత్స రాలు పూర్తిచేసుకున్న సందర్బంగా మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్క గ్రామంలో జులై6వ తేదిలోగా అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మెలు ఏర్పాటుచేసి జులై7న జెండా ఆవిష్కరణ చేయాలని సూచించారు. అనంతరం సభలు ఏర్పాటుచేసి మన ఉద్యమానికి సహకరించిన ప్రతి ఒక్క కులానికి ధన్యవాదాలు తెలియజేయాలన్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలను ఈ సభలకు ఆహ్వానించి సన్మానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ దుమ్ము వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాసపోగు బజారు, ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి నాయకంటి మద్దయ్య, ఎంఇఎఫ్ సీనియర్ నాయకులు ప్రకాష్‌రాజు, ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ సుబ్బరాయుడు, ప్రొఫెసర్ మధు, జనరల్ సెక్రటరీ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# రద్దు అయిన రైళ్లను పునరుద్ధరించాలి..

**– సిపిఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ..**

**కోసిగి, జూన్ 7, ప్రభాతవార్త:**



గతంలో కరోనా సమయంలో పలు రైళ్లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని, అయితే కరోనా సమసిపోయి నాలుగు సంవత్సరాలు అవుతున్నా ఇంకారద్దు అయిన రైళ్లను పునరుద్దరించలేదని, వెంటనే రద్దు చేసిన రైళ్లను తిరిగి ప్రారంభించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో శనివారం సంతకాలసేకరణ చేపట్టారు.. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి మచ్చ గోపాల్, డిహెచ్‌పిఎస్ జిల్లా నాయకులు ఓంకారస్వామిలు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎంతో వెనుకబడిన ప్రాంతమైన కోసిగిలో రైల్వే స్టేషన్ ఉండడం ఎంతో హర్షనీయమన్నారు.. అయితే ఈ స్టేషన్ నుండి పలు ప్రాంతాలకుఎన్నో రైళ్లు తిరిగేవని, అయితే గతంలో వచ్చి కరోనా కారణంగా పలు రైళ్లను రద్దు చేయడం జరిగిందన్నారు.. కానీ కరోనా వెళ్లి నాలుగు ఏళ్లుగడిచినా రద్దు చేసిన రైళ్లను పునరుద్దరించకుండా రైల్వే శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.. కోసిగి ప్రాంతం నుండిపలు సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు అవకాశం ఉందన్నారు.. ముఖ్యంగా ప్రముఖ పుణ్యక్షేత్రాలను దర్శించుకునేందుకు భక్తులకు ఎంతో వీలుఉంటుందన్నారు.. ఇక మంత్రాలయం నుండి ఎమ్మిగనూరు మీదుగా కర్నూలుకు రైల్వే లైన్ వేసి రైళ్లను నడపాలన్నారు.. కరోనా కంటే ముందు ఉన్నగుల్బర్గా ప్యాసింజర్ కొల్లాహపూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను తిరిగి నడపాలని డిమాండ్ చేసారు.. ఇక తిరుపతి, చెన్నై పట్టణాలకు వెళ్లే ప్రయాణికులుఅటు ఆదోని, ఇటు తుంగభద్రకు గానీ వెళ్లాల్సి ఉండడంతో పలు అవస్థలు పడుతున్నారని కావున వెంటనే కోసిగి స్టేషన్‌లో ఆగాల్సిన రైళ్లనువెంటనే పునరుద్దరించాలని కోరారు.. అనంతరం పలువురితో సంతకాలను సేకరించారు.. ఈ కార్యక్రమంలో పలువురు సిపిఐ నాయకకులు పాల్గొనా న్నరు.

# శ్రీకూర్మా నారాయణ ఆలయానికి రోడ్డు ఏర్పాటు



**ఆస్పరి, జూన్ 7, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని అలిగార గ్రామ కొండల్లో వెలిసిన శ్రీ కూర్మ నారాయణ (నల్లగుట్టయ్య) ఆలయానికి సిసి రోడ్డు వేయిస్తానని ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్ అన్నారు. శనివారం శ్రీ కూర్మా నారాయణ జయంతి సందర్భంగా ఆలయానికి వెళ్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ నిర్వాహకులు నాయకులు స్వాగతం పలికారు. అనంతరం 19 పీఠాధిపతులను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఉత్తర ద్వారం సంబంధించి తమ నియోజకవర్గంలో ఉండడం చాలా సంతోషంగా ఉన్నారు. ఇలాంటి ప్రాచీనమైన దేవాలయాలను అభివృద్ధి చేసుకుంటే మన నియోజకవర్గంలో కూడా అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. కూర్మా నారాయణ జయంతికి ఇతర రాష్ట్రాల నుండి భక్తులు రావడం హర్షనీయమన్నారు. శ్రీ కురుమ నారాయణ క్షేత్రానికి వెళ్లేందుకు రహదారి ఇబ్బందిగా ఉండడంతో వచ్చే ఆరు నెలల కాలంలో సిసి రోడ్డు వేయిస్తానన్నారు. అనంతరం ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పరమా రెడ్డి, ప్రధాన కార్యదర్శి శేషాద్రి నాయుడు, సాగునీటి సంఘం చైర్మన్ బసవరాజు, సతీష్ కుమార్, ముత్యాల రెడ్డి, కొంకా మధు, ఈరన్న, మేకల రంగనాథ్, యుగంధర్, రాజ్ కుమార్, ఎల్లప్ప, మహేష్, రామాంజనేయులు, అనిమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇది రైతుల పక్షపాతి ప్రభుత్వం..

**: తుగ్గలి నాగేంద్ర,**

**తుగ్గలి జూన్ 7, ప్రభాతవార్త:**: శనివారం మండల మండల కేంద్రమైన తుగ్గలి లో పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు అగ్రికల్చర్ ఏవో పవన్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వము రాయితీపై రైతులకు అందజేస్తున్న వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి 1605 క్వింటాల వేరుశనగ విత్తనాలు మంజూరు కావడం జరిగిందన్నారు. అయితే పూర్తి ధర, రూ 9 వేలు అని రైతుల కోసం మన ప్రభుత్వం 40 రాయితీతో రూ 3720 ఇచ్చి రైతులకు ఒక క్వింటానికి రూ 5580 కు ఇవ్వడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతు పక్షపాతి.... రైతు బాంధవుడనంటూ గొప్పలు చెప్పుకునే నాయకులు రైతన్నలకు చేసింది ఏమీ లేదంటూ మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతన్నలకు విత్తనాల కొరత ఏర్పడకుండా ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేందుకు సంసిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవి, టిడిపి రాష్ట్ర నాయకులు తిమ్మయ్య చౌదరి, మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ లు చంద్రశేఖర్, భాస్కర్, మాజీ ఎంపీటీసీ వలే వెంకటేష్, బాలన్న, రవి, లక్ష్మీనారాయణ తిమ్మప్ప మై రాముడు వ్యవసాయ శాఖ సిబ్బంది ఏఈఓ లు, ఎంపీఈవో లు స్రవంతి చైతన్య సచివాలయం సిబ్బంది సాయినాథ్ రెడ్డి, లోహిత్ నాగరాజు రంగయ్య, తో పాటు పలువురు పాల్గొన్నారు

# పదవతరగతి, ఇంటర్మీడియేట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షైని స్టార్ అవార్డ్స్

**కర్నూలు విద్య, జూన్ 7, ప్రభాతవార్తః**
పదవతరగతి మరియు ఇంటర్మీడియేట్ పరీక్షల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షైనింగ్‌స్టార్ స అవార్డు–2025 పేరుతో ప్రభుత్వం ప్రతిభా పురస్కారాలను ఇవ్వనుంది. జిల్లా వ్యాప్తంగా 26 మండల పరిధిలో 142 మంది పదవతరగతి విద్యార్థులు, ఇంటర్ 35 మంది విద్యార్థులు మొత్తం ప్రక్రియ ప్రతి మండలం నుండి విద్యార్థులను పూర్తిగా మెరిట్ అధారంగా ఏవరికి మార్కులు వస్తే వారిని లింగవివక్ష లేకుండా ఎంపిక చేయడం జరిగింది. ఇంటర్‌లో ఎంపిక చేయడం జరిగింది. పదవతరగతి విద్యార్థులకు 83.33 శాతం పైగా మార్కులు, ఇంటర్‌లో 830 మార్కులు పైగా సాధించిన విద్యార్థులను ప్రతిభా పురస్కారాలకు ఎంపిక చేయడం జరిగింది. విభిన్న ప్రతిభావంతులలో 70 శాతం మార్కులు వచ్చిన వారిని ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన విద్యార్థులకు ప్రతిఒక్కరికి నగదు, ప్రశంసాపత్రంతో పాటు పతకం ఇవ్వనున్నాం. నగదుకు సంబంధించి ఏ సంక్షేమ పథకంతో లింకు చేయకుండా ఇవ్వనున్నాం. విద్యార్థుల మెరిట్ అలాగే విద్యార్థులు భవిష్యత్తులో విద్యను కొనసాగించే లక్ష్యంతో ప్రభుత్వం ఈప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకుంది. ఈనెల 9న సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం వరకు నగరంలోని పెద్దపాడు రోడ్డు సమీపంలో ఉన్న పుష్పారాజ్ ఫంక్షన్‌హాల్ నందు ఈ వేడుక జరగనుంది. ఈసభకు జిల్లా కలెక్టర్, ఎస్పీతో పాటు జిల్లా మంత్రులు, అన్ని నియోజకవర్గాల శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, జడ్పీ చైర్మన్, కార్పొరేషన్, కమిషనర్‌లతో పాటు జిల్లా అధికారులు పాల్గొననున్నారు.


# ఘనంగా శ్రీలక్ష్మీ భూదేవి చెన్నకేశవస్వామి కళ్యాణం



**వెల్దుర్తి, జూన్7, ప్రభాతవార్త:**
మండలంలోని ఎస్. పేరేముల గ్రామంలో గత రెండు రోజులుగా గ్రామపెద్దలు, ప్రజలందరి సహాకారంతో శ్రీలక్ష్మీ భూదేవి చెన్నకేశవస్వామి కళ్యాణం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం శ్రీలక్ష్మీ భూదేవి చెన్నకేశవస్వామి కళ్యాణం వేదపండితుల మ oత్రోచ్చరణలతో గ్రామపెద్దలు, గ్రామ ప్రజలు, అశేషభక్తజనుల నడుమ ఎంతో వైభవంగా భక్తిశ్రద్దలతో జరిపించారు. స్వామివార్ల నూతన కళ్యాణ విగ్రహాలను కీర్తిశేషులు బొంతల లక్ష్మీరెడ్డి సతీమణి శ్రీమతి బొంతల లక్ష్మీదేవమ్మ కుమారుడుబొంతల రామక్రిష్ణారెడ్డి ధర్మపత్ని శ్రీమతి రమణమ్మ కుటుంబసభ్యులు దాతలుగా వ్యవహారించారు. అదేవిధంగా భక్తులను టిఫిన్‌తో పాటు అన్నదానంను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు, గ్రామపెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెర్నేకల్‌లో ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

**– ముగింపు రోజున గోమాతకు పూజలు**



**దేవనకొండ, జూన్07, ప్రభాతవార్త;**
మండలంలోని తెర్నెకల్ గ్రామంలో గత ఐదు రోజుల నుంచి జరుగుతున్న తితిదే ధార్మిక కార్యక్రమాలు శనివారంతో ముగిసినట్లు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డా. మల్లు వెంకటరెడ్డి తెలిపారు. ముందుగా గోమాతకు పూజ చేసి ఊరేగింపుగా నిర్వహించి సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిరోజూ ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో మెలగాలని, దేవుడిని స్మరిస్తూ ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులు, ఆలయ ధర్మకర్త కొండగేరి శ్రీరాములు, గ్రామపెద్ద బోయ చెన్నప్ప, దుమ్ము వెంకటేష్, దుమ్ము హనుమంతు, వడ్డే పులికొండ, భజన మండలి అధ్యక్షులు బాపులదొడ్డి రామచంద్ర, హార్మోనిస్టు కనుకు వెంకటరాముడు, తబలాసిస్టు మురళి, గాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్దలతో బక్రీద్ వేడుకలు



**బేతంచెర్ల, జూన్ 7, ప్రభాతవార్తః**
తా ్యగానికి ప్రతీకగా ముస్లీం సోదరులునిర్వహించుకునే బక్రీద్‌పర్వదినాన్ని శనివారం మండలంలోని ముస్లీం సోదరులు భక్తిశ్రద్దల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. అయాగ్రామాలతో పాటు పట్టణంలో కొలుములపల్లె రహదారి వద్ద గల ఈద్గా వద్దకు చేరుకున్న ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలునిర్వహించారు. అనంతరం మండల ఖాజీ నూర్ బక్రీద్ పర్వదినాల పవిత్రతను వివరించడం జరిగింది. ముస్లీం సోదరులు ఒకరికొకరు అలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ప్రతిఒక్కరు భక్తిబావన అలవర్చుకోవాలి

**–బ్రహ్మానందచారి**



**బనగానపల్లె, జూన్ 7, ప్రభాతవార్తః**
బనగానపల్లె మండలం పలుకూరు గ్రామంలో వడ్డెపేటలో గల శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం నందు భక్తిభావన పై శ్రీజెకెఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీజెఎస్ఎస్ బ్రహ్మానందాచారి సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈసదస్సు ను ఉద్దేశించి బ్రహ్మానందాచారి మాట్లాడుతూ ప్రతిఒక్కరు భక్తిభావన అలవర్చుకోవాలని తమవిలువైన సమయంలో ఒక గంట అయినా తమ ఇష్ట దైవానికి కేటాయించాలని బ్రహ్మానందాచారి కోరారు. వేదపండితుడు, ఆలయ ప్రధాన అర్చకుడు కె శివప్రసాదరావు మాట్లాడుతూ భక్తి ద్వారా ఏదైనా సాధించవచ ్చన్నారు. అనంతరం భక్తి విశిష్టత గురించి వివరించారు. సేవాకార్యక్రమాలు భక్తి భావనపై కృషిచేస్తున్న బ్రహ్మానందాచారిని వేదపండితుడు ఆలయప్రధాన అర్చకుడు కె శివప్రసాదరావు, ఆలయ కమిటీ సభ్యులు కె శివకృష్ణ, వడ్డె పేట కులస్థులు, వెంకటేశ్వరస్వామి భక్తబృందం బ్రహ్మానందాచారిని సన్మానించారు. తనను సన్మానించిన వారికి బ్రహ్మానందాచారి కృతజ్ఞతలు తెలిపారు. పలుకూరు గ్రామంలో శ్రీవెంకటేశ్వరస్వామి గుడి నిర్మించడం చాల సంతోషమని మీరు తిరుపతిపోతే ఎటువంటి పుణ్యం వస్తుందో ఇక్కడ దర్శించుకున్నా దానం చేసినటువంటి పుణ్యం వస్తుందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో వేదపండితుడు కె శివప్రసాద్‌రావు, ఆలయ కమిటీ సభ్యుడు కె శివకృష్ణ, వడ్డె కులస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే స్వాతి వేడుకలు

**బనగానపల్లె, జూన్ 7, ప్రభాతవార్తః**



బనగానపల్లె పట్టణ శివారులో రవ్వలకొండ మీద వెలసిన శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మిసమేత పావన లక్ష్మి నరసింహాస్వామి దేవస్థానం నందు ఆదివారం స్వాతి వేడుకలు జరుగునని దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు నిర్మాణ కర్త, ధర్మకర్త, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వహిందూ పరిషత్ ప్రచారకులు, ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహాస్వామి మూర్తి విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర ్బంగా బాలిశెట్టి బాలిశెట్టి పావన నరసింహామూర్తి మాట్లాడుతూ ఉదయ మే తులసి దళాలతో అర్చనలు, అభిషేకాలు, కుంకుమార్చనలు మరియు ప్రత్యేక పూజలు జరుగునని ఆయన తెలిపారు. అహోబిలం పోనటువంటి వారికి ఇది మంచి అవకాశమని తెలిపారు. ఎందుకంటే నవనరసింహులు మరియు నవగ్రహాలుకలిపి ఇక ్కడ ప్రతిష్టించడం జరిగిందని తెలిపారు. మన భారత దేశంలో రెండవది మొదటిది యోగానంద దగ్గర కాశీనాయన ప్రతిష్టచేశారు. ఇక్కడ మనం చేశాం కాబట్టి ఈ నవ నరసిహులు మరియు నవగ్రహాల చుట్టు తిరిగినచో అహోబిలంలో ఉన్నటువంటి నవనరసింహులు తిరిగినట్టు అని తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు.

# మండలవ్యాప్తంగా ఈద్గాల వద్ద సందడి

**– బక్రీద్ సందర్భంగా ముస్లీం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు**



**దేవనకొండ, జూన్07, ప్రభాతవార్త;**
దేవనకొండ మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం నాడు బక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లీం సోదరులు, పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే ముస్లీం సోదరులు మసీదులు, ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం మతగురువులు ధార్మికో ఉపన్యాసం చేశారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండగను జరుపుకుంటున్నారన్నారు. త్యాగ నిరతికి బక్రీద్ పండగ నిదర్శనమని, ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా ముస్లీం సోదరులందరూ భక్తిశ్రద్ధలతో ఈ పండగను జరుపుకున్నారు. పండగ సందర్భంగా ముస్లీం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ బంధుమిత్రులతో సంతోషంగా గడిపారు.

# గురుకుల కళాశాలకు పేదింటి చిన్నారులు..

– కోసిగి నుండి గురుకులానికి ఆరుగురు ఎంపిక.. – ట్యూటర్ కోడి రాజేష్‌ను అభినందించిన పలువురు..








**కోసిగి, జూన్ 7, ప్రభాతవార్త:** గురుకులం..చదువులో బలం..నిపుణుడి చేతిలో కలం..సీటు రావడం వరం..ఇలా గురుకుల కళాశాలలో చేరడం ఎంతో కష్టంగా ఉన్నప్పటికీ కోసిగి లాంటిమారుమూల ప్రాంతం నుండి గురుకుల కళాశాలకుఎంపికకావడం విశేషం. చదువుకు పేదరికం అడ్డురాదని ఈ చిన్నారులు నిరూపించారు..రాష్ట్ర ప్రభుత్వం నేతృత్వంలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలకు కోసిగిలోని నిరుపేద కుటుంబాలకు చెందిన ఆరుగురు పిల్లలు ఎంపికైయారు..అక్షరాస్యతలో జిల్లాలోనే ఎంతో వెనుక బడిన ప్రాంతమైన కోసిగిలో ఉచితంగా పేద పిల్లలకు ట్యూటర్ కోడి రాజేష్ కోచింగ్ నిర్వహిస్తున్నాడు..హేమశ్రీ ట్యూషన్ అనే పేరుతో తన వంతు కృషిగా పిల్లలకు కోచింగ్ ఇస్తున్నాడు.. ఇందులో భాగంగా ఇటీవల జరిగిన గురుకుల కళాశాల ప్రవేశ పరీక్షలకు సంబందించి వచ్చిన ఫలితాల్లో కోసిగికి చెందిన వినయ్ చిన్నటేకూర్ గురుకుల కళాశాలకు,వంశీ రామాపురం గురుకులానికి, రక్షిత గుత్తి గురుకులానికి, కరుణాకుమార్ సీ. బెళగల్ గురుకులానికి, ఇక విజయ్ అన్నమయ్య జిల్లా కొత్తకోట గురుకులకళాశాలకు ఎంపికైనట్లు ట్యూటర్ కోడి రాజేష్ తెలిపారు.. అక్షరాస్యతలో ఎంతో వెనుకబడిన కోసిగిలాంటి ప్రాంతంలో గురుకులాల ప్రవేశ పరీక్షలకు, నవోదయ పరీక్ష లకు హేమశ్రీ ట్యూషన్ నిర్వహకులు కోడి రాజేష్ ఉచితంగా శిక్షణా ఇస్తూ పిల్లలను ప్రోత్సాహిస్తున్నాడు.. ఇందులో భాగంగానే ఇటీవల జరిగిన పరీక్షలకు సంబందించి పూర్తిగా శిక్షణ ఇవ్వడంతో తన ట్యూషన్ ద్వారా ఒకేసారి ఆరుగురు పిల్లలకు సీట్లు రావడం ఎంతో హర్షనీయమన్నారు..గురుకుల పాఠశాలలకు ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు సైతం ఉపాధ్యాయుడు రాజేష్ సేవలనుప్రశంసించి అభినందించారు..

# ఉపాధ్యాయులను తీవ్రంగా మోసం చేసిన విద్యాశాఖ అధికారులు

**చాగలమర్రి, జూన్ 7, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుకు మాన్యువల్ పద్దతి ద్వారా బదిలీలను చేపడతామని మాట ఇచ్చిన విద్యాశాఖ అధికారులు వెబ్ కౌన్సిలింగ్‌కు సన్నద్ధం చేయడం ఉపాధ్యాయులను మోసగించడమేనని ఎస్‌టియు మండలశాఖ అధ్యక్షులు మస్తాన్‌వవలి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ బదిలీ రిక్వెస్ట్ పెట్టుకున్న వారికి కంపల్సరీ అని రావడం వల్లే వేరే ఆప్షన్ పెట్టుకోలేక నష్టపోయారన్నారు. చాలా మంది ఉపాధ్యాయులకు మంచి స్థానాలు వచ్చేవారికి మారుమూల ప్రాంతాలు వచ్చాయన్నారు. నష్టపోయిన ఉపాధ్యాయులందరూ మాన్యువల్ కౌన్సిలింగ్‌కు మద్దతు పలకాలని వారు కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తప్పులను సరిదిద్దాలని కోరారు. ఆదివారం డిఇఓ కార్యాలయం వద్ద ధర్నాకు పిలుపునిచ్చామన్నారు. ఎస్‌జిటిలు భారీగా తరలివచ్చి ప్రభుత్వ మొండివైఖరి విడనాడి మాన్యువల్ పద్దతి ద్వారా ఎస్‌జిటి బదిలీలు చేపట్టేంతవరకు ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు సంఘం నాయకులు, తదితరుల పాల్గొన్నారు.

# త్యాగాలకు ప్రతీక బక్రీద్



**చాగలమర్రి, జూన్ 7, ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాల్లో త్యాగాలకు ప్రతీకైన బక్రీద్ పండుగను ముస్లింసోదరులు శనివారం ఘనంగా నిర్వహించారు. చాగలమర్రి పట్టణంలోని ముస్లింసోదరులు ఉదయం ఎనిమిది గంటలకు ఆరబ్‌మసీదు నుంచి తస్బీ చదువుకుంటూ అడ్డవాగుసమీపంలోనీ ఈద్గావద్దకు చేరుకున్నారు. అనంతరం మతపెద్దలు బక్రీద్ పండుగను పురస్కరించుకుని దివ్యఖురాన్‌లోని ప్రవచనాలను ముస్లింసోదరులకు వివరించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. నమాజ్ అనంతరం శుభమత కలిగిన ముస్లింలు ఖుర్బానీ చేసి పేద ప్రజలకు పంచిపెట్టారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ఎస్ఐ సురేష్ గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు.

# దేవాలయ నిర్మాణానికి భూమి పూజ



**అవుకు రూరల్, జూన్ 7, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజక వర్గం అవుకు మండలంలోని నిచ్చెనమెట్ల గ్రామంలో నూతనంగా నిర్మించబడుతున్న శ్రీఆంజనేయస్వామి ఆలయం, అంకాలమ్మ ఆలయ నిర్మా ణానికి వైఎస్సార్ పార్టీ నాయకులు కాటసాని ప్రసాద్‌రెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు శనివారం భూమిపూజ చేశారు. ఆలయ నిర్మాణానికి భూమిపూజడానికి తమ అదృష్టంగా భావిస్తున్నట్లు కాటసాని ప్రసాద్, కాటసాని తిరుపాల్‌రెడ్డిలు తెలిపారు. ఈభూమి పూజకార్యక్రమంలో నిచ్చెనమెట్ల గ్రామ నాయకులు భాస్కర్‌రెడ్డి, చెన్నప్ప, వెంకటరాముడు, వెంకటేశ్వర్లు, శివరాముడు, శిల్పా సురేష్ పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు పరిరక్షణ ప్రదర్శన, ధర్నాను విజయవంతం చేయండి

– ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌మునెప్ప




**కల్లూరు, జూన్ 7, ప్రభాతవార్త:** విశాఖ ఉక్కులో తొలగించిన 2,500మంది కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేట్‌పరం చేయరాదంటూ కేంద్ర కార్మికసంఘాలు రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 9న నిర్వహించనున్న ప్రదర్శన, ధర్నా విజయవంతం చేయాలని జిల్లా ఎఐటియుసి ప్రధానకార్యదర్శి ఎస్.మునెప్ప, సిఐటియు జిల్లా అధ్యక్షులు వివిఎన్.రాధాక్రిష్ణలు పిలుపునిచ్చారు. కర్నూలులోని ఎఐటియుసి జిల్లా కార్యాలయంలో సిఐటియు జిల్లా కార్యదరి ఎండి.అంజిబాబు అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మునెప్ప, రాధాక్రిష్ణలు మాట్లాడుతూ గతనెల 20నుంచి విశాఖ ఉక్కు కార్మికులు చేస్తున్న సమ్మెను భగ్నం చేసేందుకు కేంద్రరాష్ట్రప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని విమర్శించారు. పోలీసులు, పారామిలిటరీ దళాలతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. తొలగించిన 2500 కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకుని 8నెలల కార్మికుల జీతాలు చెల్లించాలని డిమాండు చేశారు. ఈనెల 9న కార్మికసంఘాల పిలుపుమేరకు జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి కలెక్టరు కార్యాలయం వరకు ప్రదర్శనలో పెద్దఎత్తున కార్మికులు, ఉద్యోగులు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి సురేష్‌నాయక్, నగరకార్యదర్శి చంద్రశేఖర్, ఉపప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, సిఐటియు న్యూ సిటి కార్యదర్శి సాయిబాబా, ఆటో యూనియన్ జిల్లా నాయకులు ఈశ్వర్, మైముద్, నల్లన్న, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# భగవంతుని పట్ల ప్రేమ త్యాగానికి ప్రతీక బక్రీద్



**వెలుగోడు, జూన్ 7, ప్రభాతవార్తః** బక్రీద్ పర్వదినం ప్రపంచవ్యాప్తంగా బక్రీద్ పర్వదినాన్ని ముస్లీం సోదరులు భక్తి శ్రద్దలతో నిర్వహిస్తారు. ఈదుల్ ఆదా ప్రత్యేక ప్రార్థనలు వెలుగోడు పట్టణంలో ఈద్గా మరియు మసీదుల్లో భక్తిశ్రద్దలతో నిర్వహించారు. అందులో భాగంగా శనివారం ముస్లీం సోదరులు నూతన వస్త్రాలు ధరించి భారీగా మర్కస్ మసీదు నుండి అల్లాహ్ అక్బర్ నినాదాలతో ఈద్గాకు చేరుకున్నారు. ఈద్గాలు మౌలాన మహబూబ్ రెహమాన్, జాకీర్ మౌలానాలు బక్రీద్ పండుగ పర్వదిన ప్రత్యేకతను త్యాగనిరతిని ప్రజలకు వివరించారు. అనంతరం ఈదుల్ ఆదా రెండు రకాతుల ప్రత్యేక పరజ్ నమాజ్ చదివించారు. అనంతరం ఒకరినొకరు శుభాకాంక్షలు తెలిపారు. హిందూ సోదరులు కూడ ముస్లీం సోదరులకు ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. ఉస్మానియా ముస్లీం అధ్యక్ష కార్య దర్శులు మోమిన్, అబ్దుల్ రసూల్, ముల్లా, ముల్లా అబ్దుల్ షబ్బీర్‌లు సౌకర్యార్థం అన్నిఏర్పాట్లు చేశారు. పండుగ సందర్బగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ సురేష్ అన్ని భద్రతా ఏర్పాట్లు చేశారు.

# సూగూరులో తాగునీటి కష్టాలు

– పట్టించుకోని అధికారులు



**మంత్రాలయం, జూన్ 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సూగూరు గ్రామంలో తాగునటి కష్టాలు ఏర్పడ్డాయి.గతకొద్ది రోజులుగా సమయానికి తాగునీరు సరఫరా చేయకపోవడంతో గ్రామప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామంలోని బిసి కాలనీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది.బిసి కాలనీలో ఉన్న కుళాయికి పాతూరినుండి ప్రజలు వస్తుండడంతో ఈనీటి సమస్య ఏర్పడింది.పాతూరిలో నాలుగు నెలలనుండి తాగునీటి సమస్య ఉన్నట్లు గ్రామప్రజలు ఆరోపిస్తున్నారు.తాగునీటి సమస్య తీర్చాలని సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించినాఅధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు తెలియజేశారు.ఒకబిందె నీటికి గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది.ఇప్పటికైనా అధికారులుస్పందించి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య తీర్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# భక్తిశ్రద్దలతో బక్రీద్ పర్వదినం



**కొత్తపల్లె, జూన్ 7, ప్రభాతవార్తః** త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పర్వదినాన్ని శనివారం మండలంలోని అయా గ్రామాల్లో ముస్లీం సోదరులు అత్యంత భక్తిశ్రద్దలతో వేడుకలు నిర్వహించారు. మండలంలోని ముసలిమడుగు, శివపురం, కొక్కెరంచ, దుద్యాల, ఎదురుపాడు, నందికుంట, కొత్తపల్లి, జి.వీరాపురం, గువ్వలకుంట్ల గ్రామాల్లో బక్రీద్ పర్వదినం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పండుగ సందర్భంగా గ్రామాల్లో మసీదులు, ఈద్గాలకు తెల్లవారుజాము నుండే క్యూకట్టారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కొత్తబట్టలు ధరించి పండుగవాతావరణంలో జరుపుకున్నారు. ప్రార్థన అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గాహ్‌కు చేరుకొని మతపెద్దలు అయిన ఖాజీ, మౌల్వి మౌలాలనలు, ఇమామ్‌ల చేత సహపంక్తి నమాజ్ చేసుకున్నారు. తర్వాత మతపెద్దలు పండుగ ప్రత్యేకతలు వివరించారు.

# నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికైన విద్యార్థులు పోర్టల్‌లో నమోదుచేసుకోవాలి

**కర్నూలు విద్య, జూన్ 7, ప్రభాతవార్తః** 2024 డిసెంబర్ 8న జరిగిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షల్లో ఎంపికైన విద్యార్థులు ఈ సంవత్సరం తప్పకుండా కేంద్ర మానవ వనరుల శాఖ న్యూఢిల్లీ వారి వెబ్‌సైట్ నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్‌లో నమోదుచేసుకొని అప్లికేషన్స్ సమర్పించాలి. నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ ఓపెన్ చేయబడినట్లు కేంద్ర మానవ వనరుల శాఖ న్యూఢిల్లీ వారు తెలిపారు. గత సంవత్సరంలోనే ఓటిఆర్ మొబైల్ యాప్ మరియు అప్డేట్‌చేయబడిన వెట్ వర్షన్ కూడిన వన్‌టైం రిజిస్ట్రేషన్ (ఓటిఆర్) అప్లికేషన్ ప్రారంభించబడి డబ్ల్యుడబ్ల్యు స్కాలర్‌షిప్స్ గవర్నమెంట్ ఇన్. అందులో బాటులో ఉంది. తాజా ధరఖాస్తుల సమర్పణ కోసం నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ (ఎన్ఎస్‌పి)లో ఓటిఆర్ అవసరం. ఓటిఆర్ మాడ్యుల్ ఏడాది పొడువున్న విద్యార్థులకు అందుబాటులో ఉంటుంది. ఓటిఆర్ అనేది అధార్. అధార్ ఎన్‌రోల్‌మెంట్ ఐడి (ఈఐడి) అధారంగా జారీచేయబడిన ప్రత్యేకమైన 14 అంకెల సంఖ్య ఎన్ఎస్‌పిలో స్కాలర్‌షిప్ కోసం ధరకాస్తు చేయడానికి ఓటిఆర్ అవసరం ఓటిఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసిన తరువాత విద్యార్థి యొక్క మొత్తం విద్య జీవిత చక్రం (చదువుకున్నంత కాలం) కోసం చెల్లుబాటు అయ్యే ఓటిఆర్ ఐడి జారీచేయబడుతుంది. వన్‌టైం రిజిస్ట్రేషన్ (ఓటిఆర్)కు సంబంధించిన పూర్తి వివరాలు నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ డబ్ల్యు డబ్ల్యు.స్కాలర్‌షిప్స్ గవర్నమెంట్‌ఇన్ లేదా ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యు.బిఎస్ఈ.ఏపీ.గవర్నమెంట్.ఇన్‌లో పొందగలరు. గడువులోపు ఈప్రక్రియ పూర్తిచేయని విద్యార్థులకు స్కాలర్‌షిప్ మంజూరు కాబడదు. దానికి విద్యార్థులు తల్లిదండ్రులు మరియు సంబంధిత పాఠశాల వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ శామ్యూల్‌పాల్ తెలిపారు.

# భక్తి శ్రద్దలతో బక్రీద్ పండుగ

– ఈదుగా వద్ద ప్రార్థనలు



**కోవెలకుంట్ల, జూన్ 7,ప్రభాతవార్త:** భక్తి శ్రద్దలతో బక్రీద్ పండుగను ముస్లీంలు జిల్లా వ్యాప్తంగా జరుపుకున్నారు. త్యాగాలకు, బలిదానమును ప్రతిరూపముగా ముస్లీంలు ఈ పండుగను జరుపుకున్నారు. ఇబ్రహీం ప్రవక్త భక్తుడి భక్తిని పరీక్షించడానికి పెట్టిన పరీక్షలో భక్తుడు తన కుమారిని కూడా బలి అర్పించడానికి వెనుకాడక పోవడముతో ఇబ్రహీం ప్రవక్త ప్రత్యక్షమైన అయన కుమారునికి బదులుగా పొట్టేళ్లను బలిగా అర్పించాలని అదేశించడముతో పొట్టేళ్లను అర్పించారు. నాటి నుండి బక్రీద్ పండుగను త్యాగానికి బలిదానమునకు ప్రతి రూపముగా ముస్లీంలు జరుపుకుంటున్నారు. అందులో బాగంగా కోవెలకుంట్ల డివిజన్ వ్యాప్తంగా ముస్లీంలు ఎంతో భక్తి శ్రద్దలతో బక్రీద్ పండును జరుపుకున్నారు ఈసందర్బముగా ఈదుగ వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ప్రార్థనలో చిన్న పెద్ద అనే తేడా లేకుండాఅందరూ ప్రార్థనలో పాల్గొన్నారు.

# మెరిసిన రుద్రవరం ఆదర్శ పాఠశాల

– జూనియర్ ఎంపిసిలో 461/470 – కళాశాల ప్రిన్సిపాల్ సంగెపునాగేశ్వరరావు

**రుద్రవరం, జూన్ 7, ప్రభాతవార్త:**

2522117023



2522116906



2522116474



2522116264



2522116120



2522116590


2522119926



ఇంటర్ ఫలితాల్లో రుద్రవరం ఆదర్శపాఠశాల, కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు శనివారం తెలిపారు. ఫలితాలు వెలువడిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ ఎంపిసి విభాగంలో కావ్య 461/470, ధరణి 400/470 సాధించారన్నారు. జూనియర్ బైపిసి విభాగంలో 440మార్కులకు గాను సునీత 418, సంధ్య 411, జూనియర్ సిఇసిలో భార్గవి 430/500, యశస్విని 410, జ్యోతి 405 మార్కులు సాధించారు. మార్చి, మేనెలలో జరిగిన సప్లిమెంటరీ ఫలితాలు కలిపి మొదటి సంవత్సరంలో 48మందికి గాను 36మంది, 54మందికి గాను 50మంది ఉత్తీర్ణులైనారన్నారు. ఇంతటి ఘనవిజయాలు సాధించడానికి అత్యుత్తమ విద్యాప్రణాళికలతో పాటు ఉపాధ్యాయబృందం, అధ్యాపకులు, స్కూల్ సిబ్బంది కృషి ఎంతో ఉందని తెలిపారు. ఆయా విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయబృందం అభినందించారు.

# రైతులు శాస్త్రీయ సలహాలు పాటించిపెట్టుబడి ఖర్చు తగ్గించుకోండి


**కోవెలకుంట్ల, జూన్ 7,ప్రభాతవార్త:**




వ్యవసాయాన్ని జీవనాదారముగా చేసుకుని పంటలు పండించే రైతులు శాస్త్ర వేత్తల శాస్త్రీయ సలహాలు పటించి పెట్టుబడి ఖర్చును తగించుకోవాలని ఎఓ నిరంజన్ యాదవ్ కోరారు. శనివారము మండల పరిదిలోని కలుగొట్ల, జోలదోరాశిరేవనూరు గ్రామాల్లో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ, మరియు బారత వ్యవసాయ పరిశోదన మండలి సంయుక్త అద్వర్యంలో బనగానపల్లె కృషి విజ్ఞాన కేంద్రము యాగంటిపల్లె ద్వారా వికసత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం కోవెలకుంట్ల మండల వ్యవసాయ అదికారి నిరంజన్ సార్థ్యములో జోలదోరాశి,కలుగొట్ల, రేవనూరు గ్రామాల్లో రైతులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్బముగా బారతీయ వ్యవసాయ పరిశోదన మండలి శాస్త్రవేత్త డాక్టరు శ్రీనివాసులు మరియు కెవికే శాస్త్రవేత్త రమణయ్య రైతులకు ఖరీఫ్ సీజన్‌లో రైతులకు కావల్సిన సలమాలు, సూచనలు అందించారు అలాగే ఖరీప్ సాగు చేయడానికి సన్నద్దత కార్యక్రమాలను కూడా వివరించారు. ఇందులో భసార అదారిత ఎరువుల యాజమాణ్యాలుమరియు ప్రస్తుతం పంటల్లో వేయాల్సిన ఎరువుల మోతాదును వివరించారు.మొక్కజొన్న ,కంది, వరి, సోయాబిన్, పంటల్లో సస్యరక్షణ చర్యలైన విత్తనశుద్ధి, తెగుళ్లు,పురుగు మందుల యాజమాన్యం పద్దతులపై అవగాహణ కల్పించారు. అలాగే వ్యవసాయ శాఖ అదించిస్తున్న ప్రభుత్వం పథకాలపై అవగాహణ కల్పించారు. ఉద్యాన పంటల్లో అదిక దిగుబడిలు పొందాలంటే మేలైన రకాల ఎంపిక అవసరమన్నారు. ప్రస్తుతం చేపట్టాల్సిన యాజమాణ్య పద్దత్తులను వివరించారు.అనంతరము ప్రకృతి వ్యవసాయంలోబీజామృతం తతయారి విదానాన్ని పద్దతి ప్రదర్శణ ద్వారా చేసి రైతులకు వివరించారు.ఈకార క్రమంలో ఐసిఎఆర్ శాస్త్రవేత్త డాక్టరు శ్రీనివాసలు, కెవిరే శాస్త్రవేత్త రమన్య మండలవ్యవసాయ అదికారి నిరంజన్, డిఅర్‌సి నంద్యాల అర్ఓ ప్రభావతమ్మ ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

## యాగంటి క్షేత్రానికి పోటెత్తిన భక్తజనం

**- క్యూలైన్ పర్యవేక్షించిన ఆలయ ఈఓ బి చంద్రుడు**





**బనగానపల్లె, జూన్ 7, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీఉమా మహేశ్వరస్వామి సన్నిధికి శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. శనివారం బ క్రీద్ సెలవుతో పాటు ఆదివారం సెలవు ఉండుట ఈనెల 12న పాఠశాలలు పునఃప్రారంభం కానుండడంతో ఈవారాం తపు సెలవులు టూరిజం ప్రాంతాలను పలు ఆలయాలను దరి ్శంచుకునేందుకు ప్రతిఒక్కరు ఉత్సా హం చూపడంతో శనివార పెద్ద సంఖ్యలో భక్తుల రాకపోకలతో ఆలయాలు కిటకిటలాడాయి. యాగంటి క్షేత్రానికి ఎగువన ఉన్న శ్రీగణమద్దిలేటి స్వామి క్షేత్రం ఉండడం ఆ క్షే త్రాన్నిదరి ్శంచుకున్న భక్తులు సైతం మార్గమధ్యలో ఉన్న యాగంటి ఉమామహేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వాహనాల్లో రావడంతో ఆలయానికి భక్తులు పోటె ్టత్తారు. గర్భాలయం నుంచి గాలిగోపురం బయటి వరకు క్యూలైన్‌లో భక్తుల రద్దీ ఉండడంతో ఆలయ ఈఓ బి చంద్రుడు, సిబ్బంది స్వయంగా క్యూలైన్ క్రమబద్ధికరించి అంతరాలయంలో రెండు వరసలు క్యూలైన్ ద్వారా త్వరతగతిన భక్తులకు స్వామివారి దర్శనం అయ్యేలా చర్యలు తీసుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి సొంత వాహనాల్లో భక్తులు రావడంతో క్షేత్రం వెలుపల పార్కింగ్ నియంత్రణ లేక తీవ్ర రద్దీ ఏర్పడింది. రద్దీ సమయంలో ఆలయ అధికారులు ట్రాఫిక్‌నియంత్రణకు సంబంధించి ప్రత్యేక సిబ్బందిని నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## జగన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

**: శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి**

**ఆత్మకూరు జూన్ 7 ప్రభాతవార్త**



దేవతల రాజధాని, ప్రముఖ బౌద్ధ క్షేత్రమైన అమరావతి ప్రాంత మహిళలపై జగన్ గ్యాంగ్, చానెల్ చేసిన దుష్ప్రచారాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి పిలుపునిచ్చారు. అలాగే మహిళల జోలికి వచ్చినా, ఆడపిల్లలను అల్లరి చేసినా, అఘాయిత్యాలకు పాల్పడినా వారికి అదే చివరి రోజు అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పదేపదే హెచ్చరించేవారని, మహిళల్ని అవమానించిన వారు కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమన్నారు. జగన్ మీడియా సాక్షిలో అంత ఘోరంగా మహిళల్ని అవమానించారని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మల ఆత్మాభిమానం మీద, అమరావతి మీద విద్వేషంతో చేస్తున్న అసత్య ప్రచారం జగన్ దిగజారుడుతనానికి పరాకాష్ట అని దుయ్యబట్టారు. ఆకాశంపై ఉమ్మేయాలనుకుంటే, అది తమ మీదే పడుతుందని ఆక్షేపించారు.సాక్షి డిబేట్లో జర్నలిస్టుల ముసుగులో ఉన్న సంస్కారహీనులు మరియు కిరాయి బ్యాచ్ లను పెట్టి మహిళలను కించపరుస్తూ నీచపు వ్యాఖ్యలు చేసి.. ఇది రాష్ట్ర మహిళల వ్యక్తిత్వం మీద దాడి చేసిన జగన్ ను దేవుడు కూడా క్షమించడన్నారు, గత ప్రభుత్వ హయాంలో ఇలా వ్యవహరించినందుకే సైకోకి, ఆపార్టీకి "11" సిట్లకే ఇచ్చిన ఇంకా మార్పు రాలేదు.. ఇటువంటి నీచులు సమాజానికి ప్రమాదకరమని ఎమ్మెల్యే బుడ్డా పేర్కొన్నారు. మద్యం కుంభకోణాలపై ప్రజాదృష్టి మళ్లించడానికే జగన్ రెడ్డి అమరావతిపై ఈ దుర్మార్గపు దాడి చేయించారు, స్వార్ధ రాజకీయం కోసం ఇంత నీచానికి దిజారిన జగన్ వైఖరిని ప్రజలు, మేధావులు, ప్రజాసంఘాలు, ప్రజా స్వామ్యవాదులు ఖండించాలి. ఈ తీవ్ర నేరపూరిత ప్రచారంపై ప్రభుత్వం, మహిళా కమిషన్, ఎస్సీ కమిషన్, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తగు చర్యలు తీసుకోవాలి, భవిష్యత్తులో ఇలాంటి నీచప్రచారాలు జరగకుండా వుండాలంటే ప్రజలందరూ తగు నిరసనలు తెలియజేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పిలుపునిచ్చారు.

## శ్రీమఠానికి రూ.లక్ష విరాళం

**మంత్రాలయం, జూన్ 7, ప్రభాతవార్త:**

మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి కడప పట్టణానికి చెందిన రామకృష్ణ అనే భక్తుడు రూ.1,00,116 విరాళం అందించినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు శనివారం విలేకరులకు తెలిపారు.అన్నదానానికి ఈ విరాళం అందించినట్లు పేర్కొన్నారు.వీరిని శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

## పత్తికొండ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా పుల్లగుమ్మి నాగేశ్వరరెడ్డి



**వెల్దుర్తి, జూన్ 7, ప్రభాతవార్త** పత్తికొండ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా పుల్లగుమ్మి మురసాని నాగేశ్వరరెడ్డిని టీడీపీ ప్రభుత్వం నియమించింది. కోట్ల,కెఇ కుటుంబాలతో సన్నిహితంగా మెలిగి వారి గెలుపుకు మురసాని నాగేశ్వరరెడ్డి అహర్నిశలు కృషి చేశారు. ఆయన సేవలు గుర్తించిన టీడీపి అధిష్ఠానం తగిన గుర్తింపు ఇచ్చింది. ఈ సందర్భంగా నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు్య, జిల్లా టీడీపీ నాయకులు సుబ్బారాయుడుకు, మండల టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## పమాదవశాత్తు వ్యక్తి మృతి కేసు నమోదు



**బేతంచెర్ల, జూన్ 7, ప్రభాతవార్త:** పట్టణంలోని ఎంపీడిఓ కార్యాలయ సమీపంలో నివాసం ఉంటున్న కుమ్మరి వెంకటేశ్వర్లు (30) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు మృతిచెందాడని భార్య లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ చెన్నయ్య శనివారం తెలిపారు. వివరాల మేరకు 6వ తేది సాయంత్రి ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగిరాలేదని ఉదయం అసూచికికోసం ఆరాతీయగా కర్నూలు రహదారిలోని గురవయ్య పెట్రోల్ బంకు వద్ద సృహాతప్పిపడిపోయాడు. ఇది గుర్తించి ఇరుగుపొరుగువారి సహకారంతో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మృతిచెందినట్లు వైద్యులు తెలిపారని భార్య ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## ట్రాక్టర్ క్రిందపడి యువకుడి మృతి

**రుద్రవరం, జూన్ 7, ప్రభాతవార్త**

మండలంలోని ఆలమూరు గ్రామంలో శనివారం ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ క్రిందపడి యువకుడు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. రుద్రవరం మండలం ఆలమూరు గ్రామానికి చెందిన శేఖర్, విజయలక్ష్మిల కుమారుడు చంద్ర(22)తన సొంత ట్రాక్టరును శు భ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ పైభాగం నుంచి దొర్లుతూ క్రిందపడటంతో తీవ్రంగా గాయపడ్డారనా న్నరు. చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ..

**: ఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ**

**: వైఎస్సార్ స్మృతివనం సమీపంలోని మార్గమధ్యలో ప్రమాదం**

**: క్షతగాత్రులను పరిశీలన చేసిన ఆత్మకూరు డీఎస్పీ**



**ఆత్మకూరు, జూన్ 07ప్రభాతవార్త :** బక్రీదు పండుగ పర్వదిన సందర్భంగా శనివారం మండల పరిధిలోని వైయ స్సార్ స్మృతి వనం సమీపంలో ఆత్మకూరు వెలుగోడు మార్గ మధ్యలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ముగ్గురు యువకులకు ద్విచక్ర వాహనం నుంచి తీవ్ర గాయాలైన సంఘటనపై ఆత్మకూరు డిఎస్పి ఆర్.రామాంజీ నాయక్ తో పాటు సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి, అర్బన్ సీఐ రాము కలిసి ప్రమాద స్థలాన్ని పరిశీలన చేశారు. అనంతరం క్షతగాత్రులను చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని వెలుగోడు ప్రభుత్వ వైద్యశాల వెళ్లి అక్కడ క్షతగాత్రులను ఆరోగ్య జాగ్రత్తలను ఆర తీశారు. రోడ్డు ప్రమాదాలను నివారించే విధంగా ద్విచక్ర వాహనదారులు రోడ్డుపై నెమ్మదిగా వెళ్లాలని డిఎస్పి రామాంజీ నాయక్ వాహనదారులకు సూచించారు. ముఖ్యంగా అటవీ మార్గంలో ఎదురు ఎదురుగా వస్తున్న వాహనాలను గమనించి ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలను నిలుపుకొని నెమ్మదిగా తమ గమ్యస్థానాలను చేరుకోవాలని వాహనదారులకు తెలియజేశారు.



## వైభవంగా శ్రీకూర్మ నారాయణ జయంతి



**ఆస్పరి జూన్ 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హాలిగేర గ్రామ కొండలో వెలసిన శ్రీ కూర్మనారాయణ స్వామి జయంతి వేడుకలను ఆలయ నిర్వాహకులు నరేష్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం అర్చకులు రమేష్ ఉదయం 500 గంట లశ్రీ స్వామివారికి క్షీరాభిషేకం, చందనాభిషేకం, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ అష్టోత్తర సహితి, శ్రీ విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణం చేశారు. గిరి ప్రదక్షిణలో భాగంగా స్వామి వారి పల్లకితో శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం నాగ దేవతల పుట్టలకు పూజలు నిర్వహించారు. అతి ప్రాచీనమైన రావి వృక్షమునకు ప్రూజలు, శమీ వృక్ష పూజ, అమృత కలశపూజ,స్త్రీ అవధూత హనుమప్ప తాతకు అభిషేకలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతముల నుండి వచ్చిన భక్తులు శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం జరిపించారు. కురుమ నారాయణ జయంతి ఉత్సవాలకు 19 మంది ఆయా ఆశ్రమాలకు చెందిన పీఠాధిపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆ పీఠాధిపతులు మంచి మాటలను బోధించారు. గంగావతి చెందిన హరే శ్రీనివాస కోలన్న బృందం ఆధ్వర్యంలో మహిళలు కోలన్నలాట ఆడడంతో ప్రజలు భక్తులు ఆకట్టుకున్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి,నాయుడు,ప్రసాద్ రెడ్డి, నాగయ్య, రంగస్వామి, తలారి అనిమేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పినాక ఉచిత శిక్షణ తరగతులు

**- కార్యక్రమానికి హాజరైన కర్నూలు ఎంపి బస్తిపాటినాగరాజు**



**కల్లూరు, జూన్ 7, ప్రభాతవార్త** రాయలసీమలోని పది కేంద్రాల్లో ప్రతి ఏటా ఐఆర్ఎస్ అధికారి బి.యాదగిరి కర్నూలు జిల్లా అమిలీయా హాస్పిటల్ అధినేత డా.లక్ష్మిప్రసాద్ ఆధ్వర్యంలో 21రోజుల పాటు ఉచితంగా పినాక శిక్షణ తరగతులు ఏడు సంవ్సరాలుగా విజయవంతంగా నిర్వహిస్తు న్నారు. ఇందులో భాగంగా కర్నూలు పినాకసెంటం (శ్రీలక్షి ్మహైస్కూల్‌లో)21రోజులు పూర్తికావడంతో శనివారం ముగింపు వేడుక నిర్వహించారు. పినాక కోర్స్ డైరెక్టర్, రాయలసీమ విద్యార్థి పోరాటసమితి అధ్యక్షుల రవికుమార్ ఆహ్వానం మేరకు కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు, కల్లూరు తహాశీల్దారు ఆంజనేయులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసగించారు. ఎంపి మాట్లాడుతూ సంపూర్ణ ఆత్మవిశ్వాసంతో చంద్రబాబునాయుడు ఆశీస్సులతో ఎంపిగా టికెట్ సాధించి విజయం సాధించామన్నారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చి భోజనవసతి కల్పించిన డా.లక్ష్మియాదవ్‌ను అభినందించారు. పినాకలో శిక్షణ పొందిన విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప స్థాయిలో ఉండాలని ఎంపి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మిహైస్కూల్ డైరెక్టర్ పి.దీక్షిత్, ప్రజాపరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు అడ్వకేట్ బలరాం, కురువసంఘం ప్రధాన కార్యదర్శి రంగస్వామి, కె.రామక్రిష్ణ, గణిత అధ్యాపకులు ఈశ్వరయ్య, మదాసీమదారి కురువ హక్కుల పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షులు మదాసికురువసుంకన్న, రాష్ట్ర నాయకులు, గొర్రెలసొసైటీ డైరెక్టర్ డా.మద్దులేటి, పినాక అధ్యక్షులు సునితారోజ్, స్వర్ణ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ వేడుకలు

**- వర్షం కారణంగా ఈద్గాలో ప్రార్థనలకు అంతరాయం**

**- మసీదుల్లోనే ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లీం సోదరులు**



**బనగానపల్లె, జూన్ 7, ప్రభాతవార్త:** మహోన్నత త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగను శనివారం బనగానపల్లె మండల వ్యాప్తంగా పట్టణంలో ముస్లీంలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం వర్షం కారణంగా ఈద్గాలో ప్రార్థనలకు అంతరాయం ఏర్పడడంతో మతపెద్దల సూచనల మేరకు మసీదుల్లో ప్రార్థనలు చేశారు. ఈసందర ్భంగా మసీదుల్లో షేస్‌మామ్స్ ధార్మిక ఉపన్యాసంతో బక్రీద్ పండుగలోని అధ్యాత్మిక విషయాలను వివరించారు. ప్రార్థనల అనంతరం ముస్లీంలు ఒకరినొకరు అలింగం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొంతమంది నమాజ్ నుంచి స్థానిక ఖబస్థాన్‌లకు చేరుకొని తమ పూర్వికుల సమాధులను సందర్శించి వారికి నివాళ్లు అర్పించారు. తమ తమ పూర్వికుల పేరిట చాల మంది ఖుర్బానిచ్చి మాంసాన్ని బంధువులకు,పేదలకు పంచిపెట్టారు. పండుగ కోసం సొంతిళ్ళకు చేరిన పిల్లలు బంధువులతో అత్యధిక ముస్లీంల ఇళ్లు కళకళలాడాయి. చాల మంది తమ ఇళ్ళలో స్నేహితులకు విందులు ఏర్పాటు చేశారు. పండుగ సందర్భంగా పట్టణంలో చోట్ల ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా బనగానపల్లె సిఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐలు దుగ్గిరెడ్డి, డిటి వెంకటసుబ్బయ్య తమ సిబ్బందితో పటిష్ట చర్యలు చేపట్టారు.

## పాణ్యం సిమెంటు కార్మికుల నిరసన దీక్షలకు పెరుగుతున్న మద్దతు

**- సమస్యపరిష్కరించే వరకు కార్మికులకు సంపూర్ణ మద్దతు**



**బేతంచెర్ల, జూన్ 7, ప్రభాతవార్త:** పాణ్యంసిమెంట్ ఫ్యాక్టరీలో కార్మికుల హక్కుల ప్రకారం బకాయి వేతనాలు, ఫ్యాక్టరీ పునఃప్రారంభం, తిరిగి విధుల్లోకి తీసుకోవాలని చేపట్టిన కార్మికుల నిరసన దీక్షకు రోజు రోజుకు మద్దతు పెరుగుతుంది. 7వ రోజు శనివారం సిపిఎం నాయకులు నాగరాజు, సిఐటియు నాయకులు ఎల్లయ్య, నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రంగనాయుడులు మద్దతు తెలిపారు. ముందుగా సిపిఎం జిల్లా కార్యదర్శి నాగరాజు నిరసన శిబిరం వద్దకు చేరుకొని కార్మికులకు మద్దతు తెలిపారు. కార్మికుల న్యాయమైన కోర్కెలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని అలాగే ఫ్యాక్టరీని పునఃప్రారంభించి తొలగించిన కార్మికులను తిరిగి విదుల్లోకి తీసుకోవడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, మండల కార్యదర్శి భార్గవ్ అధ్యక్షన బేతంచెర్లలతోని సిపిఐ కార్యాయలంలో జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పాణ్యం సిమెంట్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాజకీయాలతో పనిలేకుండా కార్మికులకు సిమెంట్‌నగర్ యువతకు ఉపాధి కల్పించేలా త్వరితగతిన చర్యలుచేపట్టాలని లేనియెడల కార్మికులుచేపట్టే ఎలాంటి అందోళనలకు తమ సంపూర్ణమద్దతు ఉంటుందన్నారు. అయా కార్యక్రమాల్లో సిపిఐ, సిపిఎం, ఏఐటియుసి, సిఐటియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక.. బక్రీద్



**: ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు**

**తుగ్గలి జూన్ 7 ప్రభాతవార్త:** పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండడమే బక్రీద్ పండుగ ఇచ్చే సందేశమని ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు. శనివారం మండలంలోని రాంపురం కొట్టాల, హుసేనాపురం, తుగ్గలి, చెన్నంపల్లి, రామలింగయ్య పల్లె, తదితర గ్రామాలలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింలు ఈద్గా కు వెళ్లి అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఖుర్బానీ ఇచ్చే ముస్లింలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందన్నారు. ఈ పండుగ త్యాగనిరతికి ప్రతీక అని, ఇతరుల పట్ల ప్రతి ఒక్కరూ సోదరభావం చూపాలని పేర్కొన్నారు. త్యాగం మనిషిని ఉన్నతుడిని చేస్తుందని, దైవ పరీక్షలో కట్టుకున్న భార్యను వదిలి, కన్నకొడుకు ప్రాణాలను బలిచ్చేందుకు సిద్ధపడిన మహనీయుడి త్యాగానికి గుర్తుగా ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటారని పేర్కొన్నారు. దైవ ప్రసన్నం కోసం తనకిష్టమైన ఎలాంటి వస్తువునైనా త్యాగం చేయాలని ఖిఖుర్బానిఖి సాంప్రదాయం ప్రతి ఏటా గుర్తు చేస్తుందని తెలిపారు. ఈ వేడుకలలో మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు నబి రసూల్, మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ బాషా, సర్పంచులు షేక్ లడ్డు కమల్ భాష, అన్వర్, మస్తాన్ బి, సర్పంచ్ సలహాదారులు సుల్తాన్, వైసిపి నాయకులు రాంపురం కొట్టాల సయ్యద్ హుస్సేన్ భాష, చెన్నంపల్లి రంజాన్, సుభాన్, టిడిపి నాయకులు రాంపురం కొట్టాల ఇస్మాయిల్, చెన్నంపల్లి మా భాష, అక్బర్ బాషా,తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీ కొని వ్యక్తి మృతి..



**కోసిగి, జూన్ 7, ప్రభాతవార్త**

కోసిగికి చెందిన జంపాపురం బసన్న(56) అనే వ్యక్తి రైలు ఢీ కొని మృతి చెందాడు.. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు కోసిగికి చెందిన బసన్నశుక్రవారం రాత్రి కోసిగిలో ఉన్న రైల్వే ట్రాక్‌ను దాటుతున్న సమయంలో రైలు వస్తున్న విషయాన్ని గమనించకుండా వెళ్లడంతో గూడ్స్ రైలు వేగంగా ఢీకొనిందనా న్నరు.. దీంతో బసన్న అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని, ఈ మేరకు రైల్వే అధికారులు అందించిన సమాచారం మేరకు ఆదోని రైల్వేపోలీసులు కోసిగికి వచ్చి మృతి చెందిన వివరాలను సేకరించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు..రైలు గేట్‌ను మూసినా కూడా అలాగే గేట్‌ను దాటుతుండడంతో పాటు మృతుడికి చెవుడు ఉన్ న కారణంగా రైలు వస్తున్న విషయాన్ని గమనించకపోవడంతో రైల్వే ట్రాక్ సమీపంలో ఐసిడిడబ్ల్యూ రైలు ఢీ కొని మృతి చెందినట్లు ఆర్‌పిఎస్ సర్వేశ్వర రావు తెలిపారు..ఇంకా వివరాలు పూర్తిగా తెలియాల్సి ఉంది..

## ప్రమాద వశాత్తు లారీలో మంటలు.. కాలిబూడిద



**నంద్యాల, జూన్ 7, ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల పట్టణంలోని బొగ్గులైన్ ప్రాంతములో ప్రమాద వశాత్తు లారీలో మంటలు చెలరేగగముతో లారీ కాలి బూడిద అయింది. గడివేముల మండలం బిలకలగూడూరులోని జిందాల్ ఫ్యాక్టరీకి సిమెంటు తీసుకుని వెళ్లడానికి వచ్చిన లారీ టైయర్లు పగిలిపోవడముఏతో మంటలు చేలరేగి క్యాబిన్ పూర్తిగా కాలిపోయిందిఈ ఘటనతో స్థానిక బొగ్గులైన్ వాసులు రైల్వే ప్రయానికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈఘనటలో ఎలాంటి ప్రాణ నష్టము జరుగ లేదు. దీనితో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## రైలు కింద పడి అత్మహత్య యత్నం



**నంద్యాల, జూన్ 7, ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాలమండలంల పారుమంచాల గ్రామానికి చెందిన జగదీష్ అనే వ్యక్తి ఏమి కష్టము వచ్చిందో గాని ఏకంగా రైతులు కింద పడి అత్మ హత్యయత్నము చేయగా ప్రాణాలతో బయట పడి మృత్యుంజయుడు అయ్యాడు, వివరాలోకి వెల్లితే నంద్యాల మండలంలోని పారుమంచాల గ్రామానికి చెందిన జగదీస్ అనే వ్యక్తి పులిమద్ది వద్ద రైలు పట్టాలపై పండుకుని అత్మహత ్య చేయబోగా అతను మృత్యంజయరుడు అయ్యాడు,అయితే అతని రెండు కాళ్లు ,ఒక చెయ్యి తెగి పక్కన పడ్డాయి.దీనితో ఈ దృశ్యాన్నిఇ చూసిన స్థానికులు అతని హుటా హుటిన నంద్యాల ప్రభుత్వం అసుపత్రికి తరలించి చికిత్స అందిసు ్తన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

**- వ్యక్తిపై కేసు నమోదు**

**మంత్రాలయం, జూన్ 7, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మాధవరం అంతర్రాష్ట చెక్‌పోస్ట్‌లో అక్రమ కర్ణాటక మద్యాన్ని పట్టుకున్నట్లు ఎక్సై ్జ్ సిఐ రమేష్‌రెడ్డి శనివారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు పరమాన్‌దొడ్డి తాండ గ్రామానికి చెందిన రమేష్ నాయక్ అనేవ్యక్తి కర్ణాటక నుండి అక్ర మంగా తరలిస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు.ఈవ్యక్తివద్ద నుండి 96 ఒరిజినల్ ఛాయిస్ టెట్రా పాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. స్కూటర్‌ను సీజ్ చేశామన్నారు.నిందితుడిపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలియజేశారు.వీరివెంట ఎస్ఐ రాయుడు,హెడ్ కానిస్టేబుల్ గోపాల్,కరుణాకర్ తదితరులు ఉన్నారు.

